ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పరిశీలన

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఈనెల 19న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మూలపేట భావనపాడు గ్రీన్ ఫోర్ గ్రీన్ ఫీల్డ్ పోర్టును శంకుస్థాపనకు వస్తున్న సందర్భంగా ఏర్పాట్లను ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాసరావు, కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్, ఎస్పీ రాధికలు శుక్రవారం పరిశీలించారు. మూలపేట, రాజాపురం, విష్ణు చక్రం గ్రామాలలో ఉన్న పంట పొలాలను ఫారెస్ట్ భూములను పరిశీలించారు. పర్యటన సందర్భంగా ట్రాఫిక్ మళ్లింపు, వీవీఐపీ వాహనాల పార్కింగ్, హెలిపాడ్, ప్రోటోకాల్ నిర్వహణ తదితర అంశాలపై పై పోలీసులు, రెవెన్యూ అధికారులతో సమీక్షించారు. విష్ణు చక్రంలో నిర్మితమవుతున్న పైలాన్ పరిశీలించారు. శంకుస్థాపన ప్రాంతంలో నిర్వాసితులతో సీఎం మాట్లాడే అవకాశం ఉండటంతో, తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. నౌపడలోసభ ప్రాంగణం పరిశీలించారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ రాహుల్ కుమార్‌రెడ్డి, అడిషనల్ ఎస్పీ విఠలేశ్వరరావు, డిఎస్పి శివరాం రెడ్డి, తహసిల్దార్ చలమయ్య, సర్పంచ్ జీరు బాబూరావు, తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు : ఎస్ఐ రాము

విశాలాంధ్ర-కవిటి : బాటసారుల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్ఐ కే రాము పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం మండలంలోని బెజ్జిపుట్టుగ గ్రామములో శ్రీచక్రధర యువజన సంఘం ఆధ్వర్యంలో బార్ల వీధిలో ఎన్‌కే ఈ రోడ్డు దరిలో చలివేంద్రం ప్రారంభించారు. బాటసారులు ఈఅవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని స్థానిక సర్పంచ్ ఎస్వీ నారాయణస్వామి,సంఘం నాయకులు పొందల మురళీధర్, విరియా మనోజ్,బి ప్రశాంత్,ఎస్వీ ప్రవీణ్, తదితరులు కోరారు. అనంతరం సంఘ సభ్యులు మాట్లాడుతూ నీటిని వృధా చేయరాదని,మట్టికుండలో నీరు ఆరోగ్యానికి ఎంతగానో మేలు చేస్తుందని అన్నారు. ఈసందర్భంగా ఎస్ఐ రాము, మాజీ జెడ్పీటీసీ సభ్యులు పి కృష్ణారావు సంఘ సభ్యులు బాటసారులకు మొదటిరోజు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమములో విశ్రాంతి ఏఆర్వో బార్ల జగన్నాథం, బి.మోహనరావు, బి తేజేశ్వరరావు, లండ రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో భారీ అన్నదానం

విశాలాంధ్ర-పొందూరు : గ్రామం ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో వెలసి ఉన్న షిరిడి సాయి దేవాలయ ప్రథమ వార్షికోత్సవం పురస్కరించుకుని భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. వేద పండితుల మంత్రోక్షరణల మధ్య గత మూడు రోజుల నుండి పూజలు హోమాలు ఘనంగా నిర్వహించిన అనంతరం శుక్రవారం భారీ అన్నదానాన్ని ఏర్పాటు చేయడంతో మండల నలుమూలల నుండి వేలాది మంది భక్తులు అన్న ప్రసాదానికి హాజరయ్యారు. పల్లె పల్లె ప్రాంతాల నుండి కదలి వచ్చిన అశేష జనావళి షిరిడి సాయిబాబాను దర్శించుకుని స్వామి తీర్థప్రసాదాలు స్వీకరించారు. స్వామివారి అన్న ప్రసాదానికి స్వామి పరబ్రహ్మ స్వరూపంగా భావించి వేలాదిగా జనం హాజరై స్వామి ప్రసాదాన్ని స్వీకరించారు.

అవినీతి రహిత పాలన వైసీపీకే సాధ్యం

విశాలాంధ్ర-ఆమదాలవలస : అవినీతి రహిత పాలన వైసీపీ కే సాధ్య పడుతుందని కృష్ణాపురం పిఎసిఎస్ అధ్యక్షులు గురుగుబెల్లి శ్రీనివాసరావు అన్నారు. ఆమదాలవలస నియోజకవర్గం చీమలవలస గ్రామం పెద్ద వీధిలో జగనన్న మా భవిష్యత్తు కార్యక్రమంలో జగనన్న సంక్షేమ పథకాలను,మా నమ్మకం నా నమ్మకం నువ్వే జగనన్న అనే నినాదంతో గడపగడప కు వెళ్లి వివరించి గృహస్థుల మద్దతు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్స్ గురుగుబెల్లి హేమలత, దవల విమల శేఖర్, బోడేపల్లి నిలయ్యతోపాటు వాలంటీర్స్, గృహసారథులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఉపాధి హామీ పథకం పనులు ప్రారంభం

విశాలాంధ్ర-సంతబొమ్మాళి: పంచాయతీలో ఉపాధి హామీ పథకం పనులను సర్పంచ్ కలింగపట్నం లక్ష్మీ అప్పారావు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, ఎండలు తీవ్రంగా ఉన్నందున, ఉదయం సమయంలో సమయానికి ఉపాధి హామీ పథకం పనుల కు వచ్చి తగినంత వేతనం పొందాలని వేతన దారులను కోరారు. ఈకార్యక్రమంలో ఏపీవో వాసు నాయుడు, ఈసీ మునీంద్ర, పంచాయితీ ఉపసర్పంచ్ అట్టాడ రమణ, ఫీల్డ్ అసిస్టెంట్ కింజరాపు కృష్ణమూర్తి, వాదాల దుర్గారావు, మెట్ల వేతనదారులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహం ముందు వీఆర్ఏల నిరసన

విశాలాంధ్ర-పొందూరు : ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లను, సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందించి విగ్రహం ముందు వీఆర్ఏలు నిరసన తెలియజేశారు. రాష్ట్ర వీఆర్ఏల సంఘం పిలుపు మేరకు శుక్రవారం జిల్లా వీఆర్ఏల సంఘం ప్రధాన కార్యదర్శి తెండేల త్రినాధరావు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. విగ్రహానికి పూలమాల వేసి వినతిపత్రం అందించారు. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత కలిగిన వీఆర్ఏలను పదోన్నతి కల్పించాలని, కనీసవేతనం రూ.20 వేలకు పెంచాలని, నామినీలుగా పనిచేస్తున్న వారిని వీఆర్ఏలుగా గుర్తించాలని డిమాండ్ చేస్తారు. ఈకార్యక్రమంలో వీఆర్ఏల సంఘం సభ్యులు సత్యనారాయణ, పాపారావు, రమణ, రాజారావు, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రారంభమైన అగ్నిమాపక వారోత్సవాలు

విశాలాంధ్ర-శ్రీకాకుళం : జిల్లా కేంద్ర అగ్నిమాపక కార్యాలయంలో అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ ఎం వరప్రసాద్ ఆధ్వర్యంలో వారోత్సవాలు ప్రారంభమ య్యాయి. ఈకార్యక్రమానికి అనుభవజ్ఞులు రాష్ట్రపతి అవార్డు గ్రహీత విశ్రాంతఅగ్నిమాపక అధికారి గురుగు బిల్లి సీతారాములు పాల్గొని తమ అనుభవాలను విశ్లేషించి ప్రస్తుత అగ్నిమాపక సిబ్బందికి ఆపద కాలంలో అత్యవసర పరిస్థితుల్లో అగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు ఏ విధంగా ప్రతిస్పందించాలి, నివారణ చర్యలు తీసుకునేందుకు తగిన సలహాలు సూచనలు అందించారు. అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ ఫైర్ ఆఫీసర్ ఎం వర మాట్లాడుతూ వేసవికాలం గ్రామీణ ప్రాంతాల్లో వరికుప్పలు అగ్ని ఆహుతికి గురి అయ్యే ప్రమాదము ఉన్నందున ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్యంగా గృహనిలు గ్యాస్ పైప్ లైను నాణ్యమైన ప్రమాణాలతో తయారుచేసిన పైపులనే వాడాలని, హాస్పిటల్స్ స్కూల్స్ అగ్నిమాపక నియమ నిబంధనలు పాటించి, ఈ వారోత్సవాలలో మీ మీ సంస్థలలో సంస్థలలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి తగిన చర్యలు తీసుకొని ప్రమాదాల నివారించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. అనంతరం దేశంలో విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన వీర అగ్నిమాపక వీరులకు ఘన నివాళులర్పించారు. అగ్నిమాపక శాఖ అందిస్తున్న సేవలను యంత్రాలను పరికరాలను సిబ్బంది ఏవిధంగా వినియోగించాలి అని వివరించారు ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది నగర ప్రముఖులు, వివిధ సంస్థల ప్రతినిధులు, పౌరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి : మున్సిపల్ ఛైర్మన్

విశాలాంధ్ర-పలాస: అగ్ని ప్రమాదాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ప్రమాదాలు సంభవించిన వెంటనే అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇచ్చి జరిగే నష్టాన్ని నివారించవచ్చని పలాస కాశీబుగ్గ మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు అన్నారు. శుక్రవారం జాతీయ అగ్నిమాపక దినోత్సవం సందర్భంగా పలాస అగ్నిమాపక కేంద్రంలో అగ్నిమాపక వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అగ్నిమాపక సిబ్బంది సేవలను కొనియాడారు. విధి నిర్వహణలో అమరులైన వారికి నివాళ్లు అర్పించారు. అనంతరం వాహనాలకు పచ్చజెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎస్.ఐ బొమ్మాళి సోమేశ్వరరావుతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలలో ఘటనపై విచారణ చేపట్టాలి

విశాలాంధ్ర-మందస: మండలం కిల్లోయిజాలని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో ఇటీవల 9వ తరగతి చదువుతున్న విద్యార్థి టి.గోపి వంటగదిలో ప్రమాదానికి గురై చేతికి కాలిన గాయాలతో చికిత్స పొందుతున్నారు. ఈ సమాచారం తెలుసుకున్న ఆదివాసీ వికాస్ పరిషత్ అధ్యక్షులు సవర జగన్ ఆధ్వర్యంలో ఎజిసి అధ్యక్షులు రాంబాబు, రామారావు, పలాస ప్రభుత్వాసుపత్రికి వెళ్లి చికిత్స పొందుతున్న గోపిని పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఘటనకు బాధ్యులైన వారిని విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆశ్రమ పాఠశాలలో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.

ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్: భారత

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకుని క్యాంప్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి రెవెన్యూ, రిజిస్ట్రేషన్, స్టాంపుల శాఖా మంత్రి ధర్మాన ప్రసాదరావు నివాళులర్పించారు. ఆయన సేవలను స్మరించారు. ఎంపీపీ గుండు రఘురాం, ముంజేటి కృష్ణ, చల్లా శ్రీనివాస్ రావు, అంధవరపు సంతోష్, ఎండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నరసన్నపేటలో : ఆధునిక భారతదేశానికి

మార్గదర్శి డా.బి.ఆర్.అంబేద్కర్ అని, మాజీ డిప్యూటీ సిఎం, ధర్మాన కృష్ణదాస్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని కళాశాల జంక్షన్ ఎదురుగావున్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. అనంతరం మండలంలోని తామరాపల్లి, ఉర్లాం తదితర గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, కృష్ణదాస్ మాట్లాడుతూ ఆధునిక ప్రయాణంలో ఓనమాల దగ్గరే ఉన్న ఒక దేశానికి ఆయన ఉన్నతమైన రాజ్యాంగాన్ని ఇచ్చారన్నారు. స్వేచ్ఛలను, పరస్పర బాధ్యతలను ఎప్పటికప్పుడు మరింత మానవీయంగా మార్చుకుంటూ ప్రయాణించడానికి కావాల్సిన ప్రతిపాదికలన్నీ భారత రాజ్యాంగంలో పొందుపరిచారన్నారు. ఆయన పంచిన చైతన్యం, ఆయన విశ్వసించిన విలువలు, అందించిన రాజ్యాంగ స్ఫూర్తి నిరంతరం మనకు ఆదర్శమన్నారు. ఆయన కుడిచేతి చూపుడు వేలు దృక్పథం అయితే, ఎడమచేతిలో పట్టుకున్న భారత రాజ్యాంగం ప్రజలకు అందిస్తున్న ఆయుధమని తెలిపారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ముఖ్యమంత్రి, వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి అలుపెరుగని కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మేజర్ పంచాయితీ సర్పంచ్, బూరల్లి శంకరరావు, వైస్ సర్పంచ్, సాసుపల్లి కృష్ణబాబు, డిసిసిబి ఛైర్మన్, కరిమి రాజేశ్వరరావు, ఎంపిపి, ఆరంగి మురళీధర్, జెడ్పీటిసి, చింతు అన్నపూర్ణ, వెలమ, శ్రీశైన, పొందరి కార్పొరేషన్ ఛైర్మన్ల ప్రతినిధులు, పంగ బావాజీనాయుడు, చీపురు కృష్ణమూర్తి, రాజాపు అప్పన్న, సుడా ఛైర్మన్ ప్రతినిధి, కెసిహెచ్.బి.గుప్తా, వైసిపి ప్రతినిధులు, వైశ్యరాజు కేశవరాజు, పతివాడ గిరీశ్వరరావు, పాగోటి రాజారావు, రమణ సాహు, బగ్గ రమణయ్య, రఘుపాత్రుని శ్రీధర్, గనగళ్ళ వేంకట శ్రీనివాసరావు, డేవిడ్, కోటిపల్లి శ్రీనివాసరావు, పశుసంవర్ధక శాఖ ఏడి, డా.వి.జయరాజ్, వాణిజ్య పన్నుల శాఖాధికారి, కేశవరావు తదితరులు పాల్గొన్నారు.

పలాసలో : అణగారిన వర్గాల ఆశాజ్యోతి,

భారత రాజ్యాంగ నిర్మాణ సారధి డా॥ బి.ఆర్.అంబేద్కర్ అని పలాస మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు అన్నారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా సూదికొండ వద్ద అంబేద్కర్‌నగర్‌లో ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అలాగే పలాస కాశీబుగ్గ మున్సిపల్ కార్యాలయం ఆవరణలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం అనంతరం భారత పరిపాలన వ్యవస్థ, రాజ్యాంగ రూపకల్పనలో అణగారిన వర్గాల వ్యక్తిగా అంబేద్కర్ ఉండడంతో ఆనాడు రాజ్యాంగం లో బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి, రక్షణకు అనేక చట్టాలు చేయబడ్డాయన్నారు. దళిత నాయకులు తోట సిమ్మయ్య, దుమ్ము రాజుల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వైస్ చైర్మన్ మీసాల సురేష్, కౌన్సిలర్ ప్రతినిధి శిష్టి గోపి, డప్పు వాయిద్య కళాకారులు బోనెల అనిరయ్య, బాడ సూరన్న బోనెల రాము, బద్రి కూర్మారావు, దుర్యోధన, మధులు పాల్గొన్నారు. పలాస డాక్టర్ వి.కణితీస్ ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో అంబేద్కర్ విగ్రహానికి ప్రిన్సిపాల్ పైల జవహర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో శ్రీదేవి, రవి, వాసులు పాల్గొన్నారు. అలాగే దళిత హక్కుల పరిరక్షణ సమితి మండల శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులఅర్పించారు. కార్యక్రమంలో నగిరి అరుణ కుమార్, అనిల్‌రాజు, పాపారావు, గ్రీన్ ఆర్మీ అధ్యక్షులు బోనెల గోపాల్, కె.రవి, శంకరరావు, తారక్, ప్రేమ్‌చంద్, పద్మలోచన, సవర జగన్నాయకులు, ఉర్జాన అప్పలరాజు, జి.ఎల్.కె.రెడ్డి, క్రిష్ణారావులు పాల్గొన్నారు.

సోంపేటలో : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సోంపేట పట్టణంలో జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయతో పాటు ఎంపిపి నిమ్మన దాసు, జెడ్పీటిసి తడక యశోద, వైకాపా నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు

అర్పించారు. స్థానిక సర్పంచ్ నగిరి ప్రభావతి, ఉపసర్పంచ్ మల్లా వెంకటరమణ పలాసపురం సర్పంచ్ తడక జోగారావు తదితరులు పాల్గొన్నారు.

సంతబొమ్మాళిలో : అంబేద్కర్ జయంతి

ఉత్సవాల సందర్భంగా మండలంలో పలుచోట్ల అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా బోరుభద్రలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి సర్పంచ్ బుసకల లక్ష్మీకాంతం, ఎంపీటీసీ ప్రతినిధి చింతాడ చిన్నారావు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ సర్పంచ్ చింతాడ దిలీప్ కుమార్‌లు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక దళిత సంఘం నాయకులు చింతాడ రేవంత్, బుసకల సీతారాం, బుసకల సూర్య, భాస్కరరావు, గ్రామపంచాయతీ ప్రజలు పాల్గొన్నారు. అలాగే సంతబొమ్మాళిలో సర్పంచ్ కలింగపట్నం లక్ష్మీ అప్పారావు పూలమాలలువేసి నివాళులర్పించారు. బోరుభద్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా ఉపాధ్యాయ సంఘం నాయకులు బాడన రాజు ఆధ్వర్యంలో అంబేద్కర్ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. దండుగోపాలపురంలో, దండు గోపాలపురం ఉన్నత పాఠశాలలో తూట భాస్కరరావు ఆధ్వర్యంలో, ఉపాధ్యాయులు అంబేద్కర్ విగ్రహానికి ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, దళిత సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఆమదాలవలసలో : పేద, బడుగు, బలహీన

వర్గాల స్ఫూర్తి శిఖరం అంబేద్కర్ అని జిల్లా మాల మహానాడు అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోనెల అప్పారావు అన్నారు. అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా పాత ఆముదాలవలస ఎస్సీ కాలనీలో అంబేద్కర్ విగ్రహాన్ని బొడ్డేపల్లి రంగం నాయుడు, శ్రీనివాసరావు లు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ అంబేద్కర్ ఆశయాలు పాటించడమే ఆయనకు మనమిచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. విగ్రహ దాత బలగ దుర్గారావు మాట్లాడుతూ యువ శక్తి యువజన సంఘం సభ్యులు కాలనీలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు చేసిన కృషిని మరువలేమని తెలిపారు. ప్రజాస్వామ్య మనుగడకు అంబేద్కర్ మార్గదర్శకుడని పలువురు తెలిపారు. ఈకార్యక్రమంలో కాలనీవాసులు తోపాటు అంబేద్కర్ అభిమానులు యువశక్తి యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

టెక్కలిలో : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి

సందర్భంగా టెక్కలి జనసేన పార్టీ కార్యాలయంలో టెక్కలి నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ కణితి కిరణ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు. తదుపరి జనసేనపార్టీ ఆఫీస్ నుండి స్థానిక అంబేద్కర్ జంక్షన్ వరకు బైక్ ర్యాలీగా వెళ్లి అక్కడ గల అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టెక్కలి జనసేన నాయకులు హరి, శ్రీధర్, త్రివేణి, గవరయ్య, కుమారస్వామి, రమేష్, సింహాచలం, రవి, వెంకటేష్, పవన్, శోభన్, అప్పన్న, సురేష్, నాలుగు మండలాల జనసైనికులు పాల్గొన్నారు.

ఎచ్చెర్ల : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్

బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ విసి ప్రొఫెసర్ నిమ్మ వెంకటరావు తెలిపారు. వర్సిటీలో శుక్రవారం అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ సిహెచ్ఎ రాజేంద్రప్రసాద్, వర్సిటీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బిడ్డిక అడ్డయ్య, డీన్ డాక్టర్ ఎస్ ఉదయభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ట్రిపుల్ ఐటీలో... ట్రిపుల్ ఐటీలో అంబేద్కర్ చిత్రపటానికి డైరెక్టర్ ప్రొఫెసర్ పెద్దాడ జగదీశ్వరరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఏవో ముని రామకృష్ణ, ఎఫ్ఓ అసిరి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

వలసల నివారణకే ఫిషింగ్ హార్బర్లు

-ఈ నెల 19న వర్చువల్ విధానంలో సీఎం శంకుస్థాపన

-మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు

విశాలాంధ్ర-ఎచ్చెర్ల : మత్స్యకార వలసలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో ఫిషింగ్ హార్బర్ స్థలాన్ని శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 19వ తేదీన జిల్లాలో భావనపాడు పోర్టు శంకుస్థాపనకు విచ్చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి బుడగట్ల పాలెం లో రూ 365 కోట్ల అంచనా తో నిర్మించనున్న ఫిషింగ్ హార్బర్ కు వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేస్తారన్నారు. వంశధార పేజ్ - టు సాగునీటి ప్రాజెక్టులు వైద్యరంగం అభివృద్ధి పరిశ్రమలు మత్స్యకారుల వలస నివారణకు పోర్టులు హార్బర్లు నిర్మాణంలో జిల్లా సర్వతోముఖాభివృద్ధి సాధ్యపడుతుందని చెప్పారు. సుదీర్ఘ ప్రాంతం ఉన్న ఈ జిల్లా నుంచి వేలాదిమంది మత్స్యకారులు చేపల వేటకు వలస పోతున్నారని చెప్పారు. వలస మత్స్యకారులు పాక్, బంగ్లాదేశ్ కు చిక్కిన సందర్భాలు కూడా ఉన్నాయని తెలిపారు. దీంతో మత్స్యకారుల కల నెరవేర్చేందుకు హార్బర్లు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్ల గడిచిన రాష్ట్రంలో రెండే హార్బర్లు ఉన్నాయని వైసీపీ ప్రభుత్వం తొమ్మిది హార్బర్లను మంజూరు చేసింది అన్నారు. స్థానిక శాసనసభ్యుడు గొర్లే కిరణ్ కుమార్ మాట్లాడుతూ బుడగట్లపాలెం హార్బర్ ఏర్పాటుతో ఈ ప్రాంతం మరింత అభివృద్ధి సాధిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జెసి నవీన్, జడ్పీటిసి బల్లాడ హేమమాలిని, మాజీ ఎంపీపీ బల్లాడ జనార్దన్ రెడ్డి, స్థానిక సర్పంచ్ అల్లపల్లి రాంబాబు, మాజీ సర్పంచ్ అంబటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

మోడల్ పాఠశాలలో విద్యార్థులకు పోటీలు

విశాలాంధ్ర-సోంపేట : సోంపేట ఏపీ మోడల్ పాఠశాలలో అంబేద్కర్ జయంతి సందర్భంగా విద్యార్థులకు వివిధ పోటీలను నిర్వహించారు. వ్యాసరచన, వక్తృత్వ పోటీలు, మ్యాప్ పాయింట్, మాక్ పార్లమెంట్ నిర్వహించారు. ప్రిన్సిపాల్‌తోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

మోడీని గద్దె దించితేనే దేశ భవిష్యత్తు

- రాజ్యాంగ హక్కులను కలరాస్తున్న బీజేపీ
- ప్రచార భేరి ప్రారంభ కార్యక్రమంలో వామపక్షాలు ధ్వజం

విశాలాంధ్ర-శ్రీకాకుళం: మోడీ అధికారం చేపట్టి ఈ 9 ఏళ్ల కాలంలో దేశంలోని అన్ని రంగాల్లో అభివృద్ధి కుంటుపడిందని, దేశ సంపద అదానీ లాంటి కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడం పనిగా పెట్టుకున్న మోడీ ప్రభుత్వాన్ని సాగనంపితేనే దేశభవిష్యత్తు అని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సీహెచ్ నర్సింగరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి బలగ శ్రీరామ్మూర్తి, సీపీఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావులు అన్నారు. మోడీని గద్దె దించండి దేశాన్ని కాపాడండి అనే నినాదంతో సీపీఐ, సీపీఎంల ఆధ్వర్యంలో చేపడుతున్న ప్రచార భేరి కార్యక్రమం గురువారం చేపట్టారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ఆర్ట్స్ కాలేజి రోడ్డులోని అంబేద్కర్ విగ్రహంకి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం స్టేడియం నుంచి నగరంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సింగరావు, శ్రీరామ్మూర్తి, గోవిందరావులు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని అపహాస్యం చేసి దేశంలో మతోన్మాద దాడులు చేస్తూ ప్రశ్నించే వారి మీద దేశం ద్రోహం కేసులు పెట్టి స్వేచ్ఛా హక్కును కాలరాస్తుంది అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టి దేశంలోని అన్ని రంగాలు అదానీ చేతిలోనే ఉండేలా మొదానీ వ్యవస్థను తీసుకువచ్చిందని విమర్శించారు. అధికారంలోకి వచ్చాక నల్లధనం వెలికితీత, ఉద్యోగాల కల్పన, రైతుల ఆత్మహత్యలు నివారణకు చర్యలు తీసుకుంటామని చెప్పిన బీజేపీ 9 ఏళ్ల పాలనలో ఒక్క హామీని కూడా అమలుచేయలేదని విమర్శించారు. పేదలను దోచి కార్పొరేట్‌లకు సంపద కట్టబెట్టడం పనిగా పెట్టుకున్న బీజేపీ ప్రభుత్వాన్ని సాగనంపకపోతే దేశాన్ని కిలోల లెక్కన అమ్మేసారని విమర్శించారు. రాజకీయ లబ్దికోసం ఆర్ఎస్ఎస్ భావజాలంతో మతోన్మాద దాడులు, కులాలు, మతాలు మధ్య చిచ్చు రేపి దేశంలో హింస రాజకీయాలు చేస్తుందన్నారు. బీజేపీ ఇతర అధికార రాష్ట్రాల్లో అవినీతి ఆరోపణల మీద దర్యాప్తు చేస్తున్న మోడీ ప్రభుత్వం బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అవినీతి ఆరోపణల మీద ఎందుకు దర్యాప్తు చెయ్యటం లేదని ప్రశ్నించారు. దేశంలో ధరలు పెరగడానికి బీజేపీనే కారణమని, దేశాన్ని దగాభూత భారతం చేసిన పాపం మోడీ దే అన్నారు. రాష్ట్రానికి రావాల్సిన ప్రత్యేక హోదా, విభజన హామీలను అమలు చెయ్యకుండా రాష్ట్ర ప్రజలను మోసం చేస్తుందన్నారు. పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం కోసం నిధులు కేటాయించి సకాలంలో పూర్తి చెయ్యకుండా కాలయాపన చేయటం దారుణం అన్నారు. వైజాగ్ స్టీల్‌ను ప్రైవేట్ పరం చెయ్యాలని చూడటం దారుణమన్నారు. బీజేపీ ప్రభుత్వం రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేస్తుందన్నారు. బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తుందని మోడీ ప్రభుత్వానికి గద్దె దింపకపోతే దేశ భవిష్యత్‌కు పెను ప్రమాదమని మోడీనే గద్దె దింపే వరకూ మా పోరు ఆగదని, ప్రజలకు మోడీ ఆగడాలను వివరించి ఈ పోరులో ప్రజలను భాగస్వాములను చేసి మోడీ పాలనకు చరమగీతం పాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చాపర వెంకటరమణ, డొల శంకరరావు, సీపీఐ సీనియర్ నాయకులు చిక్కాల గోవిందరావు, జిల్లా సమితి సభ్యులు నిమ్మాడ కృష్ణమూర్తి, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి అనపాన షణ్ముఖరావు, ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.శ్రీనివాసరావు, మహిళా సమాఖ్య నాయకులు పట్టా ప్రభావతి, నీలవేణి, సీపీఐ శ్రీకాకుళం నగర సహాయ కార్యదర్శి కొమర భాస్కరరావు, డీహెచ్‌పీఎస్ నాయకులు బలగ రామారావు, ఎమ్.భాస్కరరావు, రైతు సంఘం నాయకులు పంచిరెడ్డి అప్పారావు, ఏఐటీయూసీ నాయకులు కోల్లి దుర్గారావు, శ్రీకాకుళం మండల సీపీఐ కార్యదర్శి ఎర్ర రమణ మూర్తి, శాఖ కార్యదర్శి చిట్టి రమణమూర్తి సభ్యులకు పట్టా ప్రసాద్ సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బీ. కృష్ణ మూర్తి, సీపీఎం నాయకులు తేజేశ్వర్ రావు, తిరుపతిరావు, నాగమణి, సింహాచలం పెద్దఎత్తున సీపీఐ, సీపీఎం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పలాసలో : కేంద్రంలోని మోడి ప్రభుత్వ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సిపిఐ, సిపిఎం ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ప్రచార కార్యక్రమం జరుగుతుందని ప్రధాని మోడి గద్దె దిగే వరకు ఈ పోరాటం సాగుతోందని సిపిఐ, సిపిఎం పార్టీ నాయ కులు చాపర సుందరలాల్, ఎన్.గణపతిలు అన్నారు. శుక్రవారం అంబేద్కర్ జయంతి సందర్భంగా కాశీబుగ్గలోగల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రచార భేరి కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోని సహజ వనరులను ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు అప్పనంగా కేంద్ర ప్రభుత్వం కట్టబెడుతుందని దుయ్యబట్టారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా, విభజన చట్టంలోని హామీలు అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలను దాగా చేస్తుందని పేర్కొన్నారు. ఉపాధి అవకాశాలు దెబ్బతీసి సంక్షేమ పథకాలను నీరుగార్చి పేదలను మరింత పేదలుగా మార్చి కోటీశ్వరులను శతకోటీశ్వరులుగా చేస్తూ మనుషుల మధ్య మతకల్లోలు సృష్టిస్తూ

పాలన సాగిస్తున్న బిజెపి ప్రభుత్వానికి గద్దె దించడమే లక్ష్యంగా ప్రచారం సాగుతోందని అన్నారు. విశాఖ ఉక్కు ప్రైవేటీ పరం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంతో పోరాడాలని సూచించారు. లేని పక్షంలో ప్రజల ముందు రాష్ట్ర ప్రభుత్వం కూడా దోషిగా నిలబడే పరిస్థితి వస్తుందని అన్నారు. ప్రచారభేరి ఈనెల 30వ తేదీ వరకు గ్రామాలగ్రామాల్లో చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో సిపిఐ, సిపిఎం నాయకులు సి.హెచ్.వేణు గోపాల్, డిల్లేశ్వరి, భాగ్యలక్ష్మీ, వీరాస్వామి, ఎఐవైఫ్ నాయకులు మురళీ, ఎఐఎస్ఎఫ్ నాయకులు రవిలు పాల్గొన్నారు.

టెక్కలిలో : ఆదిఆంధ్రవీధిలో సిపిఐ, సిపిఎం, ఆధ్వర్యంలో ప్రజా వ్యతిరేక, నిరంకుశ, మతోన్మాద బిజెపిని సాగనంపుదాం దేశాన్ని కాపాడుకుందామంటూ నినాదంతో శుక్రవారం ప్రచార బేరి ప్రారంభించారు. ఈ ప్రచార బేరి ఈనెల 14 నుంచి ఈ నెలాఖరు వరకు అన్ని గ్రామాల్లో, వీధుల్లో నిర్వహించాలని నిర్ణయించామన్నారు. ప్రభుత్వం కార్పొరేట్ దోపిడీకు అవకాశం కల్పించిందని దీన్ని వ్యతిరేకిస్తున్నామని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి, సామాన్య ప్రజల రక్షణ ప్రధానంగా ఉండాలని ప్రచార సభలు నిర్వహిస్తున్నామని అన్నారు.

దీనికి ప్రజలంతా సహకరించి, ఎర్రజెండాతో కలసిరావాలని కోరుతున్నామన్నారు. సమావేశం ఏర్పాటుచేసి మొదట కరపత్రం, గోడ పోస్టర్, బుక్ లెట్స్ ప్రారంభించారు. అనంతరం వీదిలో ఇంటింటికీ కరపత్రాలు పంచిపెట్టారు. ముందుగా అంబేద్కర్ 130 రెండవ జయంతిని పురస్కరించుకొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి సిపిఐ సిపిఎం నాయకులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, సిపిఎం నాయకులు లండ వెంకటరావు, యుగంధర్, సంబూరు షణ్ముఖరావు, కొల్లి ఎల్లయ్య, సుబ్రహ్మణ్యం, బమ్మిడి శేషులు, యు.లక్ష్మణరావు, సచిన్ మన్మధరావు, గడ్డియ్య, యర్ర వెంకటరావు, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ రక్షణే అంబేద్కర్ ఆశయం

ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

శ్రీకాకుళం జిల్లాలో వాడవాడలా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కాకినాడ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో...

విశాలాంధ్ర-శ్రీకాకుళం : నగరంలోని ఎల్ఐసి కార్యాలయం ప్రక్కన ఉన్న కాకినాడ ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాలలో కళాశాల డైరెక్టర్ బిఎస్ చక్రవర్తి, ప్రిన్సిపాల్ కె.శివశంకర్‌లు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి అంజలి ఘటించారు. చక్రవర్తి మాట్లాడుతూ మనమందరం స్వేచ్ఛ, హక్కులతో బ్రతుకుతున్నామంటే దానికి కారణం అంబేద్కర్ అన్నారు. శివ శంకర్ మాట్లాడుతూ ప్రపంచంలోనే అతి పెద్ద లిఖిత రాజ్యాంగంను భారతదేశానికి అందించిన మహా మనిషి అన్నారు. కుల వ్యవస్థను రూపుమావడానికి కృషి చేశారన్నారు,భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థను ఇతర దేశాలు ఆదర్శంగా తీసుకోవడానికి మూల కారణం అంబేద్కర్ అందించిన రాజ్యాంగం కారణమన్నారు. మొట్టమొదటి న్యాయ శాఖ మంత్రిగా పని చేసి ఆ శాఖకు ఎంతో వన్నె తెచ్చారన్నారు. ఇలాంటి వ్యక్తులను విద్యార్థులు స్మరించుకోవలన్నారు. ఎన్ఎస్ఎస్ పిఓ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ అంబేద్కర్ కోసం ఎంత చెప్పిన తక్కువే అని విద్యపై ఆసక్తితో అంబేద్కర్ ఎన్నో డిగ్రీలు సాధించారన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల లైబ్రేరియన్ కమల్ కుమార్, విద్యార్థినిలు పాల్గొన్నారు.

శ్రీకాకుళం స్పోర్ట్స్‌క్రైం : సమాజంలో ఉన్న సామాజిక

అసమానతలు, వివక్షతపై అలుపెరగని పోరాటం చేసి విద్య, విజ్ఞానంతోనే సమాజ గతిని మార్చవచ్చునని ఎంతో ఉన్నత చదువులు అభ్యసించిన మహనీయుడు భారత రాజ్యాంగ రూపశిల్పి భారతరత్న అంబేద్కర్ అని రీజనల్ విజిలెన్స్ ఎస్పి ఎ.సురేష్ బాబు పేర్కొన్నారు. శ్రీకాకుళం నగరంలో గాంధీస్మారక నిధి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసుకున్న గాంధీ మందిరం స్వాతంత్ర్య సమరయోధులస్మృతి వనంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా శుక్రవారం జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన విజిలెన్స్ ఎస్పి మాట్లాడుతూ అంబేద్కర్ జీవితం భావితరాలకు స్ఫూర్తిదాయక మన్నారు. తొలుత అంబేద్కర్ విగ్రహానికి ఎస్పితో పాటు విగ్రహదాతలు పండిరి జీవన్, జగన్నాథం, గాంధీ మందిర కమిటీ బృందం పూలమాలలు వేశారు. అలాగే గాంధీ మందిరంలో బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసిన ఎస్పి భావితరాలకు దేశభక్తిని నింపేలా గాంధీ మందిరాన్ని రూపుదిద్దుకోవడం అభినందనీయమన్నారు. కమిటీ ప్రతినిధులు ఎస్పికి శాలువా కప్పి మెమెంటోను ఇచ్చి సత్కరించారు. ఈ కార్యక్రమంలో సురంగి మోహన్రావు, జామి భీమశంకర్, బరాటం లక్ష్మణరావు, నటుకుల మోహన్, కొంక్యాన మురళీధర్, కొంక్యాన వేణుగోపాల్, మెట్ట అనంతంభట్లు, ప్రొఫెసర్ విష్ణుమూర్తి, అలుగుబిల్లి నాగభూషణం, నిక్కు అప్పన్న, నిక్కు హరిసత్యనారాయణ, గుత్తు చిన్నారావు, బాడాన దేవభూషణం, పొన్నాడ రవికుమార్, తర్లాడ అప్పలనాయుడు, నక్క శంకరరావు, రాజు తదితరులు పాల్గొన్నారు.

కాశీబుగ్గలో : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా పలాస తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి టీడీపీ నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు వజ్జ బాబూరావు, విఠల్, బడ్డ నాగరాజులు మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాతగా రచించిన రాజ్యాంగం దేశ భవిష్యత్‌ను ఉన్నత శిఖరాలకు చేరాలని ఆయన ఆశించారని, అయినా ఆయన ఆశయాలను తూట్లు పొడుస్తూ ప్రస్తుత ప్రభుత్వాలు దళితులపై దాడులు, చట్టాలను తుంగలోకి తొక్కుతూ ప్రజల హక్కులను కాలరాస్తున్నాయని అన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు లొడగల కామేష్‌యాదవ్, గాలి క్రిష్ణారావు, గురిటి సూర్యనారాయణ, సప్ప నవీన్, డబ్లీ ప్రసాద్, డి.నర్సింహులు, రామక్రిష్ణలు పాల్గొన్నారు.

మందసలో : రాజ్యాంగ నిర్మాత డా॥ బి.ఆర్.అంబేద్కర్ 132వ జయంతి సందర్భముగా శుక్రవారం మండలంలోని మందస, హరిపురం, బాలిగాం, వి.జి.పురం, ఏ.వి.ఆర్ పురం, కొత్తపల్లి, సొండిపూడి, సిరిపురం గ్రామాల్లో గల అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. కార్యక్రమంలో షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘం, ఆదివాసి సంఘం నాయకులు కె.మోహనరావు, సవర జగన్, జి.భీమారావు, వి.శ్రీనివాసరావు, నగిలి కరుణాకర్, శేఖర్‌లు పాల్గొన్నారు.

వజ్రపుకొత్తూరులో : డా॥ బి.ఆర్ అంబేద్కర్ జయంతి

సందర్భంగా శుక్రవారం అక్కుపల్లి గురుకుల పాఠశాలలో అంబేద్కర్ పటానికి ప్రిన్సిపాల్ పాపారావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ అప్పలస్వామి, ఎంపీడీఓ ఈశ్వరమ్మ, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అలాగే బెండిలో గల అంబేద్కర్ విగ్రహాలకు దళిత నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

పొందూరులో : అణగారిన దళిత అభ్యున్నతితో పాటు

రాజ్యాంగ రక్షణే అంబేద్కర్ ఆశయంగా విశేష కృషి చేసే గొప్ప మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దృక్పథాన్ని వృధా కానీయవద్దంటూ ఎంపీపీ కిల్లి ఉషారాణి, మండల వైసిపి అధ్యక్షులు పప్పల రమేష్ కుమార్‌లు జనావళికి పిలుపునిచ్చారు. స్థానిక అంబేద్కర్ కూడలిలో 132వ జయంతి ఉత్సవం సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా జోహార్లు అర్పించారు. దళిత, పీడిత, వివక్ష, విముక్తి సాధన కోసం పోరాడి సాధించిన ప్రతిఫలాలే నేటి మానవజాతికి అంకితమైందన్నారు. జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర్ భాస్కర్ మాట్లాడుతూ సార్వత్రిక నిర్బంధ ప్రాథమిక విద్యను ఉద్యమ స్ఫూర్తితో ప్రచారం చేసిన వారిలో అంబేద్కర్ ఒకరిని ఆయన కొనియాడారు. జనసేన ఆమదాలవలస నియోజకవర్గ ఇన్చార్జ్ పేడాడ రామ్మోహనరావు, ప్రముఖ వ్యాపారవేత్త సోషల్ వర్కర్ బండారు జై ప్రతాప్ కుమార్‌లు మాటాడ్లారు. ఈ కార్యక్రమంలో పొందూరు మేజర్ పంచాయతీ సర్పంచ్ రేగిడి లక్ష్మి పిఏసిఎస్ అధ్యక్షులు కొంచాడ రమణమూర్తి, పట్టణ వైసిపి అధ్యక్షులు గాడు నాగరాజు,ఉపసర్పంచ్ అనకాపల్లి గోవిందరావు, ఓంద్రంగి సర్పంచ్ సాకేటి నాగరాజు, పట్నాన రాజారావు,మండల తెలుగుదేశం ఉపాధ్యక్షులు నెంబర్ 4 ఎంపీటీసీ ప్రతినిధి బాడాన శేషగిరి నాయుడు, పొందూరు పట్టణ మాజీ అధ్యక్షులు మద్దిల శ్రీనివాసరావు, మండల టీఎన్ టియుసి అధ్యక్షులు మొకర సత్యనారాయణ, దళిత అభ్యుదయ వాదులు ఉద్యోగులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పొందూరు మండలం అచ్చిపోలవలసలో శుక్రవారం డా.బి.ఆర్.అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా థైర్యం యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సీనియర్ స్కూల్ అసిస్టెంట్ బొడ్డేపల్లి భూపతి రావు స్థానిక విద్యార్థిని వంకు ప్రవల్లిక ఎన్.ఎం.ఎం.ఎస్ పరీక్షల్లో 97 మార్కులు సాధించినందుకు రూ.వెయ్యి మొత్తాన్ని, అంబేద్కర్ జీవిత చరిత్ర పుస్తకాన్ని ప్రదానం చేశారు.ఇదే బాలికకు థైర్యం యువజన సంఘం పక్షాన రూ.రెండు వేలు మొత్తాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచి పైడి చంద్రమణి, యువజన సంఘ సభ్యులు పాల్గొన్నారు. తొలుత అంబేద్కర్ దేశానికి, సమాజానికి చేసిన సేవలను పలువురు వక్తలు ప్రసంగించారు.

సోంపేట-పలాసపురంలో : మండలం పలాసపురం

గ్రామం సచివాలయంలో డాక్టర్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎంపీడీఓ టి.వెంకట రమణ, స్థానిక సర్పంచ్ తడక జోగారావు పూల మాలలువేసి నివాళులు అర్పించారు. సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు కార్యక్రమంలో పాల్గొన్నారు.

సోంపేట సర్కిల్ పోలీస్ స్టేషన్ లో సర్కిల్ ఇన్స్పెక్టర్‌తో పాటు ఎస్సైలు, సిబ్బంది పాల్గొని అంబేద్కర్ చిత్రపటం వద్ద ఘన నివాళులు అర్పించారు.

టీడీపీ ఆధ్వర్యంలో : తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సోంపేట పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆ పార్టీ నేతలు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చిత్రాడ శ్రీనివాస్, మాజీ జెడ్పీటీసీ సూరాడ చంద్రమోహన్, చిత్రాడ శేఖర్, రెల్ల శ్రీనివాస్, మధు, రెడ్డి, రవికుమార్, మద్దు రవి, కాంచన రాఘవదాస్, తదితరులు పాల్గొన్నారు.

టెక్కలిలో : దేశ ప్రజల కోసం, భవిష్యత్తు తరాల కోసం

రాజ్యాంగ నిర్మాతగా సామాజిక న్యాయం కోసం పోరాడిన యోధునిగా అంబేద్కర్ చేసిన కృషి, త్యాగం అజరామరమని స్టార్ వాకర్స్‌క్లబ్ అధ్యక్షులు శాసపు జోగినాయుడు, మాజీ గవర్నర్ జి. ఇందిరాప్రసాద్ అన్నారు. నగరంలోని ఆర్ట్స్ కళాశాల మైదానంలో అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో హైకోర్టు బార్ కౌన్సిల్ సభ్యులు జి.వాసుదేవ రావు, వాకర్స్ రీజియన్ కౌన్సిలర్ కూన వెంకటరమణ మూర్తి, వాకర్స్ ఇంటర్నేషనల్ చీఫ్ కోఆర్డినేటర్ పీటీ గుప్త, మాజీ అధ్యక్షులు టివి రవిశంకర్, ఎస్ వేణుగోపాల్, గోలీ సంతోష్, ఉమా, మలిపెద్ది మల్లిబాబు, రిటైర్డ్ ప్రిన్సిపాల్ కె. రంగనాథం, ఎల్.కొండలరావు, ఎన్ కష్ణమూర్తి, కొమర భాస్కరరావు, జి.లక్ష్మీ ఆర్ గాయిత్రీలు పాల్గొని అంబేద్కర్‌కు ఘన నివాళులర్పించారు.

టెక్కలిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అంబేద్కర్ కూడలిలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ విధానాలు వర్ధిల్లాలని, అంబేద్కర్ ఆశయాలు కొనసాగిస్తామని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి డా. పేడాడ పరమేశ్వరరావు, టెక్కలి నియోజకవర్గం కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు కోత మధుసూదనరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు భాస్కర బాబు, పొట్నూరు ఆనందరావు, వెంకటరావు, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఆమదాలవలసలో : చీమలవలస ఎస్సీ కాలనీలో అమ్మ

ఫౌండేషన్ వివరణతో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని జయంతి సందర్భంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ చెల్లం నాయుడు మాట్లాడుతూ పేద, బడుగు, బలహీన వర్గాల స్ఫూర్తి ప్రదాత అంబేద్కర్ అని తెలుగుదేశం పార్టీ నాయ కులు చీమల వలస సర్పంచ్ సనపల చెల్లం నాయుడు అన్నారు. అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా చీమలవలస ఎస్సీ కాలనీలో అంబేద్కర్ విగ్రహాన్ని సనపల కృష్ణస్వామి ప్రారంభించారు. విగ్రహ దాత అమ్మ ఫౌండేషన్ ప్రతినిధి మాట్లాడుతూ యువశక్తి యువజన సంఘం సభ్యులు కాలనీలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు చేసిన కృషిని మరువలేమని తెలిపారు. ప్రజాస్వామ్య మనుగడకు అంబేద్కర్ మార్గదర్శకుడని పలువురు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తోపాటు అంబే ద్కర్ అభిమానులు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

మెళియాపుట్టిలో : భారతదేశంలో గర్వించదగ్గ వ్యక్తులలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఒకరిని ఎంపీడీవో చంద్రకుమారి, తహసిల్దార్ సరోజిని ఎంఈఓ దేవేంద్రరావులన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతోత్సవం సందర్భంగా మెళియాపుట్టి మండల కేంద్రంలోనున్న డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి ఎంపీడీవో చంద్రకుమారి, తహసిల్దార్ సరోజిని, ఎంఈఓ. దేవేంద్రరావులు పూల మాలలు వేశారు. అలాగే టిడిపి జిల్లా కార్యదర్శి సలాన రాఘవరావు, టిడిపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వనజంకి రమేష్, సంజీవ్, జనసేన పార్టీ నాయకులు దుక్క బాలరాజు, మండల పరిషత్ సూపరింటెండెంట్ తిరుపతి పట్నాయక్, ఉపాధ్యాయులు జే ధర్మారావు, సుజాత, రామస్వామి, పోలయ్య, అప్పలస్వామి, పద్మారావు, కిరణ్ కుర్మారావు తదితరులు పాల్గొన్నారు.

రణస్థలంలో : నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి



కొత్తకోట్ల సింహాద్రి నాయుడు ఆధ్వర్యంలో రణస్థలం మండల కేంద్రంలో పేద, బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి, న్యాయకోవిదుడు, భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా ఆ మహనీయుని సేవలు స్మరించుకుంటూ ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ డెలిగేట్ కె. లక్ష్మి, ఎండ సూర్యనారాయణ, మీసాల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

నందిగాంలో : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్

అంబేద్కర్ జయంతి ఉత్సవాలు నందిగామ మండలంలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ పేరాడ తిలక్, ఎంపీపీ నడుపూరు శ్రీరామ్ మూర్తి, బీఎస్పీ జిల్లా అధ్యక్షులు బోకర నారాయణరావు పాటు పలువురు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో మండల ప్రత్యేక ఆహ్వానితులు చిన్ని జోగారావు, ఎంపీటీసీ సభ్యులు అంబోధి విష్ణు, తమిరే రాజు, చింతాడ శ్రీనివాసరావు, పత్ర అప్పారావు, సంభాన దానయ్య, పలువురు ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

సంతబొమ్మాళిలో :

మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ జన్మదినోత్సవం వేడుకలు సందర్భంగా పేదలకు దుప్పట్లు, పంపిణీ చేశారు. అంతకు ముందు అంబెద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

జలుమూరు :



డాక్టర్. బి. ఆర్ . అంబేద్కర్ 132వ జయంతి సంద్భంగా జలుమూరులో గల అంబేద్కర్ విగ్రహానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు మామిడి సత్యనారాయణ పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈయనతో పాటుగా యజ్జల సింహాచలం, యజ్జల జగన్, యలగాటి జగన్, జలుమూరు యూత్, తదితరులు పాల్గొన్నారు.

పాతపట్నంలో : మండలం కేంద్రంలో కోర్టు కూడలి వద్ద

గల అంబేద్కర్ విగ్రహానికి స్థానిక అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ 132వ జయంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. ప్రముఖులచే అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సాంప్రదాయ గిరిజనులను రక్షించండి. సాంప్రదాయ గిరిజన కులాలను రక్షించాలంటూ అంబేద్కర్ విగ్రహానికి గిరిజన సంఘాలు వినతిపత్రం అందజేశారు. బోయి వాల్మీకి కులాలను ఎస్టీ జాబితా లో చేర్చవద్దు అంటూ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు తోపాటు వ్యవసాయ శాఖ ఎ డి లింగాల మధుబాబు, నీలమణి దుర్గా ఉత్సవ కమిటీ అధ్యక్షుడు లింగాల రమేష్, వైస్ ఎంపీపీ సవిరిగాన ప్రదీప్, హిరమండల మండల యం పి పి టి.తిరుపతిరావు,జనసేన నాయకుడు నక్క క్రాంతి కుమార్ తోపాటు వివిధ పార్టీకి చెందిన నాయకులు,జిల్లా ఆదివాసి సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హిరమండలంలో :

మండలకేంద్రలో గల పాత బస్ స్టాండ్ ఆవరణలో న్యూ బ్యారేజ్ సెంటర్ లలో ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు శుక్రవారం పూల మాలలు వేసి డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సందర్భంగా తహసీల్దార్ బెహరా మురళి మోహన్ మాట్లాడుతూ భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అందరివాడని, ఆ మహనీయుడిని ఒక కులానికి అంటగట్టడం సరికాదని అన్నారు. జీవితాంతం అణగారి వర్గాల కోసం పోరాడి, వారికి ఆశాజ్యోతిగా నిలిచారని పేర్కొన్నారు. గౌతమ బుద్ధుని బోధనలకు ప్రభావితమైన అంబేద్కర్ బౌద్ధుడిగా బౌద్ధ మతాన్ని స్వీకరించారని తెలియజేశారు. ఆ మహనీయుడి అడుగు జాడల్లో మనందరం నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ అధ్యక్షులు ఎవి సురేష్, మండల వైస్సార్సీపీ అధ్యక్షులు మీసాల రామకృష్ణ యాందవ ప్రసాద్, దళిత నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కవిటిలో : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132 వ జయంతి సందర్భంగా మండలంలోని పలుచోట్ల ఘన నివాళులు అర్పించారు. ఈసందర్భంగా మండలంలోని కవిటి,బెజ్జి పుట్టుగ, డి.జి.పుట్టుగ, మాణిక్యపురం, జగతి, బొరివంక, నెలవంక తదితర గ్రామాల్లో అంబేద్కర్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మండల కేంద్రమైన కవిటి మూడు రోడ్ల కూడలి, బొరివంకలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి జడ్పీ వైర్ పర్సన్ పిరియ విజయ సాయిరాజ్, ఎమ్మెల్సీ నర్తు రామారావు,ఎంపీపీ కడియాల పద్మ ప్రకాష్ చేతులమీదుగా పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పూడి లక్ష్మణరావు, మండల కో ఆప్షన్ సభ్యులు పాండవ చంద్రశేఖర్, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బెజ్జిపుట్టుగలో దివంగత విశ్రాంత ఉపాధ్యాయులు బి అప్పలరాజు తోపాటు పలువురు దాతలు ఆర్థిక సహకారంతో ప్రాథమిక పాఠశాల ఆవరణంలో వున్న అంబేద్కర్ విగ్రహం వద్ద స్థానిక సర్పంచ్ ఎస్వీ నారాయణస్వామి జ్యోతి ప్రజ్వలన చేశారు. సర్పంచ్ ఎస్వీ నారాయణస్వామి, మాజీ జడ్పిటిసి సభ్యుడు పీ కృష్ణారావు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అలాగే ఇచ్ఛాపురం మండలం వ్యవసాయ అధికారి నరసింహమూర్తి, గ్రామస్తులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు బి జగన్నాథం, బి మోహన రావు, పి జానకి రామయ్య, జి ప్రశాంత్, జి తేజేశ్వరరావు. కార్యదర్శి చిన్నారి, సచివాలయ సిబ్బంది విజయ్,రమేష్ తదితరులు పాల్గొన్నారు. డి.జి పుట్టుగ గ్రామ సచివాలయం వద్ద సర్పంచ్ బి కిరణ్ కుమారి చేతుల మీదుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జయప్రకాష్ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. జగతి లో వైస్ ఎంపీపీ పూడి నేతాజీ స్థానిక సర్పంచ్ పూడి వరప్రసాదరావు చేతుల మీదుగా పాఠశాల ఆవరణంలో వున్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు. మండల కేంద్రమైన కవిటి పోలీస్ స్టేషన్ లో ఎస్ఐ రాము తన సిబ్బందితో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల కేంద్రమైన కవిటి ఎస్ వి జె విద్యాసంస్థలలో అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎస్ఎస్ఎస్ డిగ్రీ వన్, టు ల విద్యార్థులు ఆధ్వర్యంలో అంబేద్కర్ 132 వ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి జె ఏవో జోష్ కుమార్, ప్రిన్సిపాల్ ఎం భాస్కర్ రావు, పి సత్యనారాయణ, ఎన్ ఎస్ ఎస్ వి ఓ. మహేష్ తదితరులు పాల్గొన్నారు.

మండల కేంద్రంలోని మూడు రోడ్ల జంక్షన్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి అంబేద్కర్ జయంతి సందర్భంగా దళిత సంఘ నాయకులు ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు చెన్నారావు, లోకేష్, తులసి, కేశవరావు, సల్ల జీవన్

తదితరులు పాల్గొన్నారు. మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి జిల్లా పరిషత్ చైర్ పర్సన్, పెరియా విజయ సాయిరాజ్ శాసనమండలి సభ్యులు నర్తు రామారావు, ఎంపీపీ కడియాల పద్మ ప్రకాష్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పీ సూర్యనారాయణ రెడ్డి, మాజీ ఎంపీపీ నర్తు చామంతి,స్థానిక సర్పంచ్ పూడి లక్ష్మణరావు, పిఏసిఎస్ చైర్మన్ దేవరాజ్ సాహు దువ్వు కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శ్రీకాకుళం టౌన్‌లో : బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి

కృషి చేసిన మహామనిషి డా.బి. ఆర్.అంబేద్కర్ అని జెడియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరణం తిరుపతి నాయుడు అన్నారు. జనతాదళ్ యునైటెడ్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోగల అంబేద్కర్ కూడలిలో గల అంబెడ్కర్ విగ్రహాన్ని కి పూలమాలలు వేసి నివాళులర్పించారు. డా.బాబాసాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జె డి యు జిల్లా అధ్యక్షుడు బూరగాపు రాజేశ్వరరావు, కార్యదర్శి పడాల కోటేశ్వరరావు, లక్ష్మీలు పాల్గొన్నారు.

శ్రీకాకుళంలో : బడుగు, బలహీన వర్గాల ఆశా జ్యోతి డా.బీఆర్ అంబేద్కర్ అని వక్తలు పేర్కొన్నారు. జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పిట్ట. చంద్రపతి రావు అధ్యక్షతన శుక్రవారం స్థానిక మహాత్మా జ్యోతి రావు పూలే పార్క్‌లో గల బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద 132వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

శ్రీకాకుళం రూరల్‌లో : శ్రీకాకుళం నియోజకవర్గం శ్రీకాకుళం రూరల్ మండలం తండెం వలస గ్రామంలో

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా గొండు స్వాతి శంకర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి అంబటి వైకుంఠం, కుంచాల రమణమూర్తి, కుంచాల లక్ష్మణ, కుంచాల రామకృష్ణ, కుంచాల కాంతారావు, సర్పంచ్ పొన్నాన కూర్మారావు, ఎంపిటిసి బెండ సంజీవ రావు, కొవ్వాడ బోడయ్య, బందీల రాంబాబు, లంక సురేష్, కొవ్వాడ అప్పారావు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

నైరా గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి

ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రామ ప్రతాప్ మాట్లాడుతూ ప్రముఖ భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయవేత్త, సంఘసంస్కర్త, అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషిచేసిన స్వతంత్ర భారత దేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి, రాజ్యాంగ నిర్మాత, దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత డా. బి.ఆర్ అంబేద్కర్ అని ఇంకా ఈ రోజుల్లో స్వతంత్రంగా జీవించే అవకాశం ఉండి కూడా బానిస బతుకులే బతుకుతున్నాం దేశం అభివృద్ధి చెందాలంటే అద్దాలమేడలు, రంగుల గోడలు కాదని పౌరుని నైతిక అభివృద్ధి దేశ అభివృద్ధి అని ఆనాడు డా. బి.ఆర్ అంబేద్కర్ అన్నారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో ప్రజలు గ్రామ పెద్దలు కర్రి కృష్ణమోహన్, రవీంద్రబాబు, ఎంపీటీసీ సభ్యులు చంద్రమౌళి, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి : డిఎంహెచ్ఓ మీనాక్షి

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ప్రస్తుత వేసవి కాలంలో అత్యవసర పరిస్థితుల్లో వైద్యాధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని డిఎంహెచ్ఓ మీనాక్షి అన్నారు. సంతబొమ్మాలి మండలం నౌపడ పిహెచ్సిని శుక్రవారం డీఎంఅండ్ హెచ్ఓ బొడ్డేపల్లి మీనాక్షి సందర్శించారు. ఈ సందర్భంగా పిహెచ్సి పరిసరాలు, ల్యాబ్, ఫార్మసీ, ఆపరేషన్ థియేటర్, నోటీస్ బోర్డులు పరిశీలించారు. ఓపి సమోదు పరిశీలించారు. అనంతరం సీఎం పర్యటన సందర్భంగా నిర్వహించబోయే మెడికల్ క్యాంపు, వైద్య సేవలపై వైద్యాధికారులు డాక్టర్ ఓ. షర్మిల, ఎస్.నందినితో సమీక్షించారు. 108 అంబులెన్స్‌లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఎండలు, ఉక్కపోత కారణంగా, ప్రజలు ఇబ్బందులు పడితే చికిత్సకు మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. అలాగే కరోనా నిబంధనలు పాటించాలని తెలియజేశారు. ఐదు పీహెచ్సీల సిబ్బంది సమన్వయంతో మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేయాలని సూచించారు. అత్యవసర పరిస్థితిని ఎదుర్కొనేందుకు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్‌నర్స్ జి.రాజేశ్వరి, ఎంపిహెచ్ఇఎస్ మోహన్‌రావు, హెచ్ఎస్ సూర్యకళ, స్టాఫ్ నర్స్ చంద్రకళ, విస్తరణాధికారి ఎం.గోవిందరావు, సిబ్బంది విజయ్, తదితరులు పాల్గొన్నారు.

దళితుల గిరిజనుల ఆస్తులకు రక్షణ కరువు

విశాలాంధ్ర-మందస: మండలంలో దళితులు గిరిజనుల భూములకు, ఆస్తులకు రక్షణ లేకుండా పోయిందని వారికి చెందిన ఇళ్ల స్థలాలు, భూములు గ్రామాల్లో రాజకీయ పెత్తందారులు ఆక్రమించుకొని దౌర్జన్యకాండకు పాల్పడుతున్నారని మండల షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘం అధ్యక్షులు కె.మోహనరావు అన్నారు. శుక్రవారం స్థానిక అంబేద్కర్ విజ్ఞాన భవనంలో మండల స్థాయి దళిత, గిరిజన సంఘాల ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గెడ్డవూరు, లోహారిబంద గ్రామాల్లో దళితులకు చెందిన భూములు, స్థలాలు, దౌర్జన్యంగా రాజకీయ అండదండలతో మోతుబరులు ఆక్రమిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ యంత్రాంగం జోక్యం చేసుకొని అన్యాయానికి గురవుతున్నా వారికి న్యాయం చేయాలని దళితులు, గిరిజనులకు రక్షణ కల్పించాలని కోరారు. సమావేశంలో సవర జగన్, తులసిదాస్, శేఖర్, జి.భీమారావు, వల్లభరావు, శాంతారావులు పాల్గొన్నారు.

అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర-పొందూరు: ప్రజలలో అగ్నిప్రమాదాలపై అవగాహన కల్పించేందుకు అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహిస్తున్నామని పొందూరు ఇన్చార్జి ఎ. రామకృష్ణ తెలి పారు. 1944 సంవత్సరం ఏప్రిల్ 14న ముంబాయిలోని విక్టోరియా డాక్యార్డుల్లో జరిగిన ఘోర అగ్నిప్రమాదాన్ని నిలువరించేందుకు పాల్గొన్న అగ్నిమాపక సిబ్బందిలో 66 మంది విధులలో ప్రాణాలు విడిచారు. వారి ప్రాణత్యాగాలకు గుర్తుగా ప్రతీ ఏడాది ఏప్రిల్ 14 నుంచి 20 వరకు వారోత్సవాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రధాల నివారణపై ప్రత్యక్షంగా పలు ప్రదర్శనలు ఇవ్వడం జరుగుందన్నారు.